**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)**

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 26.09.2025**

**రాజధాని అమరావతి రైతులకు ఈ- లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు**

ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనుమాక (జరీబు, మెట్ట), మల్కాపురం(ప్రత్యామ్నాయ ప్లాట్లు) గ్రామాల రైతులకు శుక్రవారం విజయవాడలోని ఏపీ సిఆర్డిఏ కార్యాలయంలో ఈ- లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 41 నివాస ప్లాట్లు కాగా 36 వాణిజ్య ప్లాట్లు, 20 ప్రత్యామ్నాయ ప్లాట్లు. మొత్తంగా 56 మంది రైతులు, భూయజమానులకు ఈ- లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగింది.

ఈ- లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సిఆర్‌డిఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డైరెక్టర్(ల్యాండ్స్)/స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్- క్యాపిటల్ సిటీ NSVB వసంతరాయుడు గారు మాట్లాడుతూ..ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము వసూలు చేయబడదన్నారు. ఈ కార్యక్రమంలో CRDA స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏ.జి.చిన్నికృష్ణ, బి. సాయి శ్రీనివాస నాయక్, ఇతర అధికారులు, సిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

### అమరావతి రైతులకు..

# 97 ప్లాట్లు కేటాయింపు



**ప్లాటు ప్రావిజన్ సర్టిఫికెట్ అందజేస్తున్న స్పెషల్ డీసీ వసంతరాయుడు**

తుళ్లూరు సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనుమాక (జరీబు, మెట్ట), మల్కాపురం(ప్రత్యామ్నాయ) గ్రామాల రైతులకు శుక్రవారం విజయవాడలోని ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో ఈ- లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 41 నివాస ప్లాట్లు కాగా 36 వాణిజ్య ప్లాట్లు, 20 ప్రత్యామ్నాయ ప్లాట్లు ఉన్నాయి. మొత్తం 56 మంది రైతులు, భూ యజమానులకు ఈ- లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్‌డీఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డైరెక్టర్(ల్యాండ్స్) స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ( క్యాపిటల్ సిటీ) ఎన్ఎస్‌వీబీ వసంతరాయుడు మాట్లాడుతూ.. ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము వసూలు చేయబడదన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏ.జి.చిన్నికృష్ణ, బి. సాయి శ్రీనివాస నాయక్, ఇతర అధికారులు, సీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

27/09/2025 | Guntur | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు

- సీఆర్డీఏ కార్యాలయంలో ఈ- లాటరీ



**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన పెనుమాక (జరీబు, మెట్ట) మల్కాపురం గ్రామాల రైతులకు శుక్రవారం విజయవాడ సీఆర్డీఏ కార్యాలయంలో ఈ- లాటరీ విధానంలో 97 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. వీటిలో 41 నివాస ప్లాట్లు కాగా 36 వాణిజ్య ప్లాట్లు, 20 ప్రత్యామ్నాయ ప్లాట్లు. మొత్తంగా 56 మంది రైతులు, భూయజ మానులకు ఈ- లాటరీ విధానంలో ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా ప్లాట్లను కేటాయించారు. ఈ- లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్షలాటరీ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సీఆర్డీఏ అధికారులు ప్రొవి జనల్ సర్టిఫికెట్లు అందజేశారు.

సీఆర్డీఏ డైరెక్టర్(ల్యాండ్స్) స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్- క్యాపిటల్ సిటీ ఎన్ఎస్‌వీబీ వసంతరాయుడు మాట్లాడు తూ..ప్లాట్లు పొం దిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించిందీ వివరిం చేందుక ు ప్రత్యేకంగా జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమిం చామ న్నారు. రిటర్న బుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసు కోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏజీ చిన్నికృష్ణ, బీసాయి శ్రీనివాస నాయక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

27/09/2025 | Andhra Pradesh | Page : 5
Source : https://epaper.prabhanews.com